

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

దసరా పండుగ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం వంగుర్ మండలం లోని కొండారెడ్డి పల్లి గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసర నేపథ్యంలో గురువారం వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే వంశీకృష్ణ ఘన స్వాగతం పలికారు. అనంతరం నల్లమల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తన స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గం కొండారెడ్డిపల్లి కి మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో కొండారెడ్డి పల్లికి చేరుకున్న సీఎంకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. హెలిపాడ్ నుంచి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు ర్యాలీగా వచ్చిన రేవంత్ రెడ్డి కి గ్రామస్థులు పూల వర్షం కురింపించారు. తదానంతరం గజమాల వేసి స్వాగతం పలికారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

శనివారం 4 అక్టోబర్ 2025 పేజీలు : 10


# గాలికి కూడా తాళం వేసే బ్యాంకు సేవలు!




“వినియోగదారుడు దేవుడు” అని ఎప్పుడో ఎవరైనా అన్న మాటను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏనుగొండ బ్రాంచ్ సిబ్బంది చెవులు మూసుకుని విని, గోడ మీద రాసినట్లు చూడకుండా వదిలేసినట్టుంది. సాధారణంగా మన దేశంలో ఎక్కడైనా బ్యాంక్ పనిలో నిర్లక్ష్యం అంటే పేపర్లు ఆలస్యం, క్యూలు పొడవు, కౌంటర్ల లోపం అని అనుకునే వాళ్లం.



# భూములకు సాగు నీళ్లు అందిస్తారని గ్రామాల ప్రజలు ఎదురుచూపులు



పూర్తికాని ఎంగంపల్లి ఎత్తిపోతల పథకం శిలా పథకానికి అంకితం.

40 సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని ఎత్తిపోతల పథకం.

# గాలికి కూడా తాళం వేసే బ్యాంకు సేవలు!


**- గడియారం నాలుగు కొడితే చాలుగా**
**లికీ తాళం వేసే ఎస్ బీ ఐ ఏనుగొండ బ్రాంచ్!!**




**మహబూబ్ నగర్ అక్టోబర్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** "వినియోగదారుడు దేవుడు" అని ఎప్పుడో ఎవరైనా అన్న మాటను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏనుగొండ బ్రాంచ్ సిబ్బంది చెవులు మూసుకుని విని, గోడ మీద రాసినట్లు చూడకుండా వదిలేసినట్టుంది. సాధారణంగా మన దేశంలో ఎక్కడైనా బ్యాంక్ పనిలో నిర్లక్ష్యం అంటే పేపర్ల ఆలస్యం, క్యూలు పొడవు, కౌంటర్ల లోపం అని అనుకునే వాళ్లం. కానీ ఈ బ్రాంచ్ లో మాత్రం వినియోగదారుల పట్ల కొత్త రకం శిక్షా సేవా విధానం కనిపిస్తోంది. సమయం నాలుగు గంటలు దాటిందా? చాలు! తలుపులు మూసేయాలిఫ్యాన్లకూ తాళం వేసేయాలి! స్విచ్ ఆఫ్ చెయాలి కానీ ప్రజలు లోపలే క్యూలో ఉన్నా, పనులు పూర్తవక చెమటలు కారుస్తున్నా, "మనకు సమయం అయింది కదా" అన్నట్టుగా ఫ్యాన్లు ఆపేసే తీరు చూడగానే ఒక సామెత గుర్తొస్తుంది: "పందెం పూర్తవకముందే జెండా ఊపినట్టుంది ఈ బ్రాంచ్ సర్వీస్!" బ్యాంక్ అనేది ప్రజల నమ్మకంపై నడిచే ఆర్థిక వ్యవస్థ. అక్కడ వినియోగదారుని గౌరవం, సౌకర్యం రెండూ శూన్యంగా మారితే అది బ్యాంకు కాదు, వినియోగదారుల నిరాశా నిలయం అవుతుంది. "బతికే గాలికీ తాళం వేయడం ఎక్కడి సంస్కృతి?" అని ఈ బ్రాంచ్ తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడం సహజమే. డబ్బు కోసం వచ్చిన కస్టమర్ లావాదేవీ పూర్తయ్యే వరకు గౌరవం ఇవ్వడం బ్యాంకు కర్తవ్యం. కానీ ఇక్కడి సిబ్బందికి మాత్రం "మనకు కూలింగ్ కావాలి, కస్టమర్ కు కష్టమవ్వాలి" అన్నట్టే కనిపిస్తోంది. ఉన్నతాధికారులు కస్టమర్ల ఈ వేదన వినకపోతే, ఒక రోజు నిజంగానే "కస్టమర్లు దూరమైతే బ్యాంకు తలుపులే శాశ్వతంగా మూతబడతాయి" అనే సామెత సత్యమైపోవడంలో ఆశ్చర్యం ఏముంది? అందుకే ఎస్బీఐ వంటి సంస్థలు "కస్టమర్ సౌకర్యం మా ప్రథమ కర్తవ్యం" అనే నినాదాన్ని కేవలం గోడపైనే కాదు, గుండెల్లోనూ రాయాలి. లేకపోతే వినియోగదారులు మరోసారి గుర్తు చేస్తారు: "చిల్లర కస్టమర్ లేరు గానీ, ఎసి చల్లగాలి మాత్రం కావాలి! సిబ్బందికి..అనుకుంటు సేటైర్లు వేస్తున్నారు కస్టమర్లు.."

# ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కుల మంజూరు.

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మాజీ**
**మున్సిపల్ కౌన్సిలర్ సిబ్బంది నరసింహారావు.**



**కొల్లాపూర్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 16 వార్డు కు చెందిన వడ్ల వెంకటరమణమ్మ కి రెండు విడతల్లో 75000,54000 చెక్కును మంజూరు. లబ్ధిదారులకు అందజేసిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సిబ్బటీ నరసింహారావు. మున్సిపల్ పరిధిలో 16 వార్డుకు చెందిన వడ్ల వెంకటరమణమ్మ భర్త వడ్ల శ్యాంసుందర్ కి సీఎం. సహాయ నిధి నుంచి, రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి. బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయ సహకారంతో ఇస్తున్న తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుకున్నారు లబ్ధిదారు. లబ్ధిదారులకు చెక్కులను రెండు విడతల్లో 75000,54000 చెక్కును మంజూరు చేయించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి చెక్కును అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంనికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో లబ్ధిదారులకు చెక్కులను మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సిబ్బటీ నరసింహారావు అందించాడు. కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ సింగ్, రమేష్ ముదిరాజ్, కొట్టు పుల్లయ్య, వడ్ల పురంధర్, ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలి.

**సిపిఎం పార్టీ జిల్లా**
**కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్ రెడ్డి.**



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** ఉమ్మడి మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామపంచాయతీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచుల ఎన్నికల్లో సీపీఎం పార్టీ కార్యకర్తలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని,పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశాన్ని కామ్రేడ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి బాల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఆది, మండల కార్యదర్శి ఎం. వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రాజేందర్ గౌడ్, జి. వెంకటస్వామి,దర్గా స్వామి, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్వరాల గ్రామంలో దుర్గా మాత అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణా రావు.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో గురువారం రాత్రి దసరా పండుగ మరియు నవరాత్రుల పూజా కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వరాల గ్రామ ప్రజలు ఎల్లవేళల అమ్మ వారి ఆశీస్సులతో సురక్షితంగా ఉండాలని వారు అన్నారు. అనంతరం దుర్గా మాత కమిటీ సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావుని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దుర్గా మాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాత దేవి అమ్మవారికి హారతి ఇస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు.



**కొల్లాపూర్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి.** మున్సిపాలిటీ, 6వ వార్డు లోని కోటవీధిలో గల శమీవృక్షాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు. విజయదశమి సందర్భంగా మీ అందరి దశ తీరగాలని , ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని దుర్గామాతను ప్రార్థిస్తున్నాను. మనమంతా చల్లగా సంతోషంగా ప్రశాంతంగా జీవించాలని పాడిపంటలతో చల్లగా ఉండాలని దుర్గామాత దేవి అమ్మవారిని మనస్ఫూర్తిగా వేడుకున్న మంత్రిజూపల్లి, మనమందరం ఏ నిర్ణయమైన తీసుకునే ముందు ఒకసారి మనల్ని మనం ప్రశ్నించుకుంటూ, నిజాయితీతో తీసుకున్న నిర్ణయాలకే భగవంతుని ఆశీస్సులు లభిస్తాయి. విజయదశమి మనందరికి సత్యం, న్యాయం, శాంతి, ఐక్యత పట్ల నిబద్ధతను మరింత బలపరిచే పర్వదినంగా నిలవాలని కోరుకుంటున్నాను. తదుపరి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు పాడిపంటలతో సుఖశాంతులతో ఉండాలని దుర్గామాత దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు చల్లగా ఉండాలి తల్లి దీవించమని వేడుకున్నారు మంత్రి జూపల్లి. అనంతరం 18వ వార్డులో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం వరిదేల శమీవృక్షం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నా భక్తులను ఆశీర్వదించు తల్లి అని వేడుకున్నారు. కార్యక్రమంలో. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మేకల రమ్య నాగరాజు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూములకు సాగు నీళ్లు అందిస్తారని గ్రామాల ప్రజలు ఎదురుచూపులు.





పూర్తికాని ఎంగంపల్లి ఎత్తిపోతల పథకం శిలా పథకానికి అంకితం.

40 సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని ఎత్తిపోతల పథకం.

**కొల్లాపూర్ అక్టోబర్.3 ప్రజా జ్యోతి.** 40 సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని ఎం గంపల్లి ఎత్తిపోతల పథకం శిలాపథకానికి అంకితమైన ఎత్తిపోతల పథకం. కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామ సమీపంలో ఉన్న ఎం గంపల్లి ఎత్తిపోతల పథకం బ్రిడ్జి స్థితుల వ్యవస్థకు గురిఅయినది, ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చిన్న నీటిపారుదల శాఖ నాగర్ కర్నూల్ ఎంగంపల్లి ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేశారు. తేదీ 1-19-1994. సంవత్సరము బుధవారం రోజు శంకుస్థాపన చేసిన డాక్టర్ పి శంకర్రావు చిన్న నీటిపారుదల శాఖ మరియు భూగర్భ జలాల శాఖ మంత్రి. ఎత్తిపోతల పథకాన్ని శంకుస్థాపన చేసి శిలా పథకం వేశారు. కానీ నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు ఎత్తిపోతల పథకం ఉన్నది, 1994 సంవత్సరంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఉన్నారు. ఎమ్మెల్యేగా స్వర్గీయ కొత్త రామచంద్రరావు ఉన్నారు వారి ఆయములో 25 లక్షల రూపాయలతో ఎం గంపల్లి ఎత్తిపోతల పథకాన్ని శంకుస్థాపన చేశారు. తదుపరి 2007 సంవత్సరంలో కొల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన జూపల్లి కృష్ణారావు ఎత్తిపోతల పథకానికి 35 లక్షల రూపాయలు శాంక్షన్ చేసి మోటార్లు పైపులు పనులు చేశారు, అనంతరం ఎత్తిపోతల పథకం కింద 500 ఎకరాలకు సాగునీరు అందే విధంగా రూపకల్పన చేశారు కానీ ఫలితం లేకుండా పోయినది. 300 మంది రైతులకు సాగునీరు అందుతుందని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా రెండు గ్రామాల రైతులు. కొల్లాపూర్ తాలూకా ప్రజలు జూపల్లి కృష్ణారావును ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి మూడుసార్లు మంత్రి పదవి కూడా వచ్చింది. ఎత్తిపోతల పథకానికి రెండు గ్రామాల రైతులు 300 మంది రైతుల భూములకు సాగునీరు లేక బంగారు పంటలు పండించే భూములను బిడు భూములుగా మిగిలిపోయాయి, తదుపరి ఎత్తిపోతల పథకానికి ఉన్న మోటర్లు పైపులు అన్నింటిని పాత్ర ఇనప సామానులకు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి అమ్ముకున్నారు. అనంతరం నెల కిందట కురిసిన భారీ తుఫాను వర్షాలు పడటం వలన ఎత్తిపోతల పథకం బిర్జి కుప్పకూలిపోయినది. ఎం గంపల్లి ఎత్తిపోతల పథకము పూర్తి చేసి ఉంటే రైతుల పొలాలకు సాగునీరు వచ్చేది 500 కుటుంబాలకు జీవనాధారం ఉండేది. తదుపరి ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది ఎమ్మెల్యేలు మంత్రులు మారిన మా భూములకు నీళ్లు అందించే నాథుడే లేడు, అనంతరం ఓట్లు వచ్చినప్పుడు మీ భూములకు నీళ్లు అందిస్తాము అని ఎన్నో మాయ మాటలు చెప్పి మా ఓట్లు వేయించుకొని, గెలిచిన తర్వాత మళ్లీ మా భూముల వైపు కానీ మా వైపు కానీ పలకరించిన నాథుడే లేడు, తదుపరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఎత్తిపోతల పథకానికి మాత్రం మోక్షం లేదు. ఎత్తిపోతల పథకం బిర్జి కూలిన విషయాన్ని తెలుసుకొని రాష్ట్రం నుంచి నీటి పారుదల శాఖకు సంబంధించిన అధికారులు వచ్చి కూలిపోయిన ఎత్తిపోతల పథకం బ్రిడ్జిని పరిశీలించి వెళ్లిపోయారు. అయినా ఇంతవరకు ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు అందించే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాలేదు. మల్లేశ్వర గ్రామ సమీపంలో ఉన్న కృష్ణమ్మ నది ఒడిలో ఉన్న ఎత్తిపోతల పథకం ప్రయోజనం లేకుండా వృధాగా మిగిలిపోయింది. పక్కన కృష్ణమ్మ నది ఉన్న భూములకు అందని నీళ్లు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము స్పందించి కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి ఎత్తిపోతల పథకానికి నీళ్లు వచ్చే విధంగా పనులు చేపట్టి రైతులకు పంటలు పండించే విధంగా సదుపాయాలు కల్పించాలని రెండు గ్రామాల రైతులు ప్రభుత్వాన్నికి మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఎత్తిపోతల పథకానికి నీళ్లు వచ్చే అవకాశం కల్పించి రైతుల పొలాలకు పంటలు పండించుకునే విధంగా సహకరించాలని. గ్రామాల రైతులు. బోయ వెంకటేశ్వర్లు నాయుడు కుమార్ నాయుడు. మాజీ సర్పంచ్ రాగుల వెంకటేశ్వర్లు. మాల కురుమయ్య. రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 3( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దసరా పండుగ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం వంగుర్ మండలం లోని కొండారెడ్డి పల్లి గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసర నేపథ్యంలో గురువారం వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే వంశీకృష్ణ ఘన స్వాగతం పలికారు. అనంతరం వర్షం కురింపించారు. తదానంతరం గజమాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇవాళ సాయంత్రం గ్రామంలో జరిగే శమీ పూజ, దసరా ఉత్సవాల్లో సీఎం పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి నల్లమల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర మఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తన స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గం కొండారెడ్డిపల్లి కి మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో కొండారెడ్డి పల్లికి చేరుకున్న సీఎంకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. హెలిపాడ్ నుంచి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు ర్యాలీగా వచ్చిన రేవంత్ రెడ్డి కి గ్రామస్థులు పూల హోదాలో స్వగ్రామంలో దసరా వేడుకలు నిర్వహించుకోవడం రేవంత్ రెడ్డి కి ఇది రెండో సారి. గతేడాది సీఎంగా మొదటిసారి స్వగ్రామానికి వచ్చి గ్రామ పంచాయతీ భవనం, సోలార్ విద్యుత్ పనులను ప్రారంభించనీ తెలిపారు. వారితో పాటు నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి , దేవరకద్ర శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## కొప్పునూర్ గ్రామంలో అశోక విజయదశమి వేడుకలు




**చిన్నంబావి, మండలం అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో విద్యావంతులు, ఉద్యోగుల సమన్వయంతో అశోక విజయదశమి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి శ్రద్ధలతో మహనీయుల చిత్రపటాలకు పూలాభిషేకం చేసి, దీపారాధన నిర్వహించారు. సంఘ ప్రతినిధులు ప్రసంగిస్తూ సమాజ మార్పు, అభివృద్ధి కోసం మహనీయులు చూపిన బాటలో నడవాలని, స్వధర్మాన్ని ఆచరించి సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మాదిగ ఉద్యోగులు ఎస్. శ్రీనివాస్ (మేడ్చల్ జిల్లా ఎం.జె.ఎస్. నాయకులు), చంద్రశేఖర్, వెంకటస్వామి, బాలఫీర్, నరసింహ స్వామి, చిన్న స్వామి, విజయ్ ఆవిష్కర్, రమణ, కృష్ణ పాల్గొన్నారు. గ్రామ నాయకులు రామకృష్ణ, టి. నరసింహ, కురుమూర్తి, టి. కురుమయ్య, బాను, సాయికుమార్, నాని, గోపాల్, చిన్న బిచ్చన్నతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయదశమి వేడుకలకు ప్రత్యేకతను చేకూర్చారు. తరువాత కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చిన్న స్వామిని సన్మానించగా, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## ఘనంగా అమ్మవారి ఊరేగింపు, నిమజ్జనం





**చిన్నంబావి, మండలం అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామంలో శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి వివిధ అవతారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అమ్మవారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ట్రాక్టర్‌పై విగ్రహాన్ని ప్రతిష్టించి, గ్రామ వీధుల గుండా భజన, కీర్తనల నడుమ ఊరేగింపును సాగించారు. తరువాత గురువారం రాత్రి అమ్మవారిని జాక్ వెల్ దగ్గర కృష్ణా నదిలో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామం జనసందోహంతో కిక్కిరిసిపోయింది. మహిళలు, యువతులు కోలాటాలు ఆడగా, చిన్నారులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. నిమజ్జనంతో గ్రామమంతా పండుగ వాతావరణంలో మారుమోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దసరా పండుగ





**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 03 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దసరా పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో భారీగా భక్తులుహాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.తరువాత ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, సంగీతం, మెచ్చుకున్న ఎమ్మెల్యే దంపతులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలతో మమేకమై శమి పత్రాలను పంచుతూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దసరా పండుగ యొక్క సాంప్రదాయ, సాంస్కృతిక ప్రాముఖ్యతను గుర్తుచేసుకున్నారు. అదే వేదికపై ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దంపతులు మహిళలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని వారితో మమేకమయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూతిరిగి పూల సౌందర్యాన్ని ఆస్వాదించారు. ట్యాంక్‌బండ్ పై జనసందోహం అశేషంగా పెరగడంతో పండుగ వాతావరణాన్ని మరింత వైభవంగా మార్చింది.చిన్నా పెద్దా కలిసి అందరూ ఉత్సవాల్లో పాల్గొనడం పట్టణ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.ఎమ్మెల్యే దంపతులు ప్రజలతో కలసి పండుగను జరుపుకోవడం ద్వారా ప్రజల్లో ఆనందం నెలకొంది.అందరికీ పండుగ ఉత్సాహం చేరేలా,అందరి మధ్య స్నేహం,ఐక్యత బలపడేలా కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా ఒక అంతరం ముస్లిం సోదరులు కూడా ఎమ్మెల్యే గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్నేహభావాన్ని ప్రతిబింబించారు. హిందూ, ముస్లిం సమాజాల ఐక్యతతో పండుగ వాతావరణం మరింత ప్రత్యేకంగా మారింది.

# విద్యకు పెద్ద పీట వేసిన పుట్టపాగ మహేంద్రనాథ్

తండ్రి అడుగుజాడలోనే ఆశయలను.

సిద్ధాంతాలను కొనసాగిస్తున్న.

రిటైర్డ్ డి జి పి డాక్టర్ రవీంద్ర నాథ్.



**కొల్లాపూర్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి.** 1985 సంవత్సరంలో మహేందర్ నాథ్ ఆర్థిక మంత్రిగా నగర్ కర్నూల్ జిల్లాలో చేసిన అభివృద్ధి హాస్టల్ ప్రయోగాన్ని సాంఘిక సంక్షేమ గురుకులాలుగా రాష్ట్ర నలుమూలల స్థాపించడం వలన ఈనాడు అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి మంచి జీవన ప్రమాణాలను కలిగి ఉన్నారు. విజయదశమి దసరా పండుగ సందర్భంగా. దళిత జాతిలో కోహినూరు వజ్రం లాగా మెరుపు మెరిసిన మంత్రి మహేందర్ నాథ్ భవిష్యత్తులో దళిత బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయాలని ఆలోచన భావాలు ఉన్న పుట్టపాగ మంత్రి మహేందర్ నాథ్. కొల్లాపూర్ నియోజక వర్గంలో పేద ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. నాగర్ కర్నూల్ జిల్లా సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు బోరెల్లి సంగే మాట్లాడుతూ. మహేందర్ నాథ్ తో ఉన్న సాహిత్యాన్ని చిత్తశుద్ధిని సేవ తత్వరాతను రాజకీయ సామాజిక అంశాలను ఆయన అడుగుజాడల్లో ఆశయ సిద్ధాంతకై పనిచేస్తున్న మా దళిత జాతి వారసులకు ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా ప్రతి ఒక్కరూ తీసుకుంటున్నారని మాట్లాడారు, నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం జొన్నల బొగుడ గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించిన మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పుట్టపాగ మహేందర్ నాథ్ పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం పరితపించి వారి అభ్యున్నతిని కోరి విద్యా ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి ఈ ప్రాంతంలో విద్యారంగానికి పెద్ద పీట వేశారని ఆయన తనయుడు కర్ణాటక రాష్ట్ర మాజీ డిజిపి డాక్టర్ పుట్టపాగ రవీంద్రనాథ్ అన్నారు.కొల్లాపూర్ నియోజక వర్గంలోని జొన్నల బొగుడ గ్రామంలో అతి పేద దళిత జన్మించిన మహేంద్రనాథ్. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో మంత్రిగా పనిచేశారు. మొట్టమొదటిసారిగా ఆయన విద్య హైదరాబాద్ గాంధీ స్మారక హాస్టల్లో చదివిన పుట్టపాగ మహేందర్ నాథ్ నాగర్ కర్నూల్ పట్టణంలో జాతీయ విద్యా సంఘము ద్వారా జాతీయ ఉన్నత పాఠశాల నేషనల్ హై స్కూల్. నెలకొల్పి, న్యాయవాదిగా, గాంధీ మార్గంలో పేద విద్యార్థుల కోసం మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్ర నాథ్ కృషి చేశారని గాంధీ స్మారక హాస్టల్ ను ప్రారంభించారని కొల్లాపూర్ దళిత నాయకులు బోరెల్లి వారసుడు కూడా కర్నాటక రాష్ట్ర రిటైర్డ్ డి జి పి డా. రవీంద్ర నాథ్ తండ్రి అడుగుజాడ లోనే నడుస్తున్నాడని మాట్లాడా రు.

## దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.

దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు.

గాయత్రీ విద్యాసంస్థల అధినేత సురగౌని శ్రీనివాస్ గౌడ్.



**కొల్లాపూర్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో శమీ వృక్ష కమిటీ సభ్యుల ఆహ్వానం.గాయత్రి విద్యా సంస్థల అధినేత సురగౌని శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సమేతంగా దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శమీ వృక్ష కమిటీ సభ్యులు స్వాగతించి శాలువాతో సత్కరించి సన్మానించారు. అమ్మవారి ఆశీర్వాదాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రైతులు పాడిపంటలతో అభివృద్ధి చెందాలని యువత భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలని దుర్గామాత అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో. కమిటీ సభ్యులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూళ్లకు దసరా సెలవులు పొడిగింపుల. నెట్టింట జోరు చర్చ.




తల్లిదండ్రుల ఆవేదనలు ప్రభుత్వానికి.

**కొల్లాపూర్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి.** తెలుగు రాష్ట్రాల్లో దసరా పండుగ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం పాఠశాలలు, కాలేజీకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు సెలవులు ప్రకటింటాయి. విద్యార్థులతో పాటు టీచర్లు కూడా పండగ సెలవులను ఆస్వాధిస్తున్నారు. ఇక దసరా సెలవులు అక్టోబర్ 2వ తేదీతో ముగియనున్నాయి. తిరిగి అక్టోబర్ 3న అన్ని పాఠశాలలు తెరచుకోనున్నాయి. ఈ నేపథ్యంలో దసరా సెలవుల పొడిగింపుపై నెట్టింట చర్చ మొదలైంది. దసరా సెలవుల్ని మరో రెండు రోజుల పాటు పొడిగించాలని తీవ్ర ప్రచారం జరుగుతోంది. అక్టోబర్ 2న దసరా పండగ సెలవులు ఇచ్చారు. అక్టోబర్ 2 పండగైతే.. అక్టోబర్ 3వ తేదీ నుంచే తిరిగి క్లాసులు మొదలవుతాయని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఊర్లకు వెళ్లిన వారు పండుగ రోజు రాత్రికి రాత్రే ఎలా బయల్దేరి పాఠశాలలకు వస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు సర్కార్‌ను ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులతోపాటు అటు టీచర్లకు కూడా ఇది కష్టసాధ్యమైనంది. అందువల్ల దసరా సెలవుల్ని మరో 2 రోజులు పొడిగించాలని కోరుతున్నారు. అంటే అక్టోబర్ 5వ తేదీ వరకు సెలవులు పొడిగించి.. సోమవారం (అక్టోబర్ 6) పాఠశాలలను ప్రారంభించాలని విద్యార్థులు, తల్లితండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అవసరమైతే రెండో శనివారం పని దినంగా ప్రకటించాలని సూచిస్తున్నారు. తద్వారా దసరా సెలవులకు ఊర్లకు వెళ్లిన విద్యార్థులు, తల్లితండ్రులు, టీచర్లు కూడా పండుగ రోజున ఠంచన్‌గా తిరిగి స్వస్థలాలకు బయలుదేరకుండా కాస్త నెమ్మదిగా వచ్చే వెసులుబాటు లభిస్తుందని చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకూ దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో దసరా సెలవుల పొడిగింపుపై ప్రభుత్వానికి వినతులు అందుతూనే ఉన్నాయి. కాగా దసరా సెలవుల పొడిగింపుపై ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీల వినతి మేరకు రెండు రోజులు పొడిగించి కాస్త ముందుగానే సెలవులు ఇచ్చిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు. తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని

# మఖ్తల్ లో దారుణ హత్య

-భార్యను గొంతు కోసి హత్యకు చేసిన భర్త



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):** భార్యను అతి దారుణంగా కత్తితో గోంతు,చెయ్యి కోసి కడుపులో పొడిచి భార్యను హత్య చేసిన సంఘటన మఖ్తల్ మండలం సత్యారం గ్రామంలో శుక్రవారం మూడు గంటల ప్రాంతంలో పండగ పూట విషాదం చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం సత్యారం గ్రామానికి చెందిన వినోద (31) అనే మహిళకు 10 సంవత్సరాల క్రితం వారి దగ్గరి బంధువులలో కృష్ణారెడ్డి అనే వ్యక్తితో వివాహం జరిగింది. అయితే కొంత కాలంగా భార్యభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో ఐదు సంవత్సరాల నుండి వినోద తన పుట్టిన ఊరిలో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ 8 సంవత్సరాల కుమారుడిని పోషించుకుంటూ జీవనం సాగిస్తుండేది. అయితే వినోద భర్త కృష్ణారెడ్డి అప్పుడప్పుడు భార్య వద్దకు వచ్చి వెళుతుండేవాడని మృతురాలి బంధువులు తెలిపారు. ఇదే క్రమంలో దసరా పండగకు ఐదు రోజుల ముందే వినోద భర్త కృష్ణారెడ్డి సత్యారం గ్రామానికి వచ్చి అందరితో కలిసి ఉన్నాడని శుక్రవారం ఉదయం కరి పండగ సందర్భంగా ఇంట్లో వంటలు చేసుకొని మృతురాలు వినోద భర్తతోపాటు చెల్లెలి భర్తతో పాటు భర్త పిల్లలతో కలిసి పొలం వద్ద అందరు భోజనాలు చేసి తిరుగు ఇంటికి వస్తున్న సందర్భంలో వినోద భర్త కృష్ణారెడ్డి కుటుంబసభ్యులకు మాయమాటలు చెప్పి మీరు వెళ్ళండి మేము వస్తామని వారిని ముందుకు పంపించి పంట పొలాలకు వెళ్లే మార్గంలో ఎవరు లేనిది గమనించి ఏమీ తెలియని తన భార్య వినోద పై నిందితుడు కృష్ణారెడ్డి కత్తితో అతి క్రూరంగా గోంతు,చెయ్యి కోసి కడుపులో పొడిచి అక్కడి నుంచి పరారయ్యాడని భర్త దాడిలో తీవ్రంగా గాయపడినటువంటి వినోద అక్కడికక్కడే మృతి చెందిందని ఇదంతా పది నిమిషాల వ్యవధిలోనే మృతురాలి కుటుంబసభ్యులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సీఐ రాంలాల్ రాథోడ్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తన పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెద్దాపూర్ లో ఘనంగా విజయదశమి సంబరాలు



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 03 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండల పరిధిలోనిపెద్దాపూర్ గ్రామంలో గురువారం గ్రామ ప్రజలు విజయదశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయుధ పూజ, వాహన పూజలు నిర్వహించారు. మహిళలు గ్రామంలోని శివాంజనేయ స్వామి ఆలయ ప్రాంగాణంలో బతుకమ్మ ను పేర్చి ఆట,పాటలతో అలరించారు. అనంతరం గ్రామ శివారులో ఉన్న జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఒకరి కొకరు జమ్మి ఆకు ఇచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగనాలు చేసుకుని విజయ దశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఓపెన్ కేటగిరీలో ఎంబిబిఎస్ డాక్టర్ సీట్ సాధించిన అరుంధతికి అభినందలు.



**కొల్లాపూర్ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి.** కుడికిళ్ల గ్రామానికి చెందిన సాక్షి పేపర్. కొల్లాపూర్ మండల్ రిపోర్టర్ బచ్చలకూర కుర్మయ్య ఉసేనమ్మ దంపతుల కుమార్తె అరుంధతి ఎంబిబిఎస్ లో అత్యున్నత మార్కులతో ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపిన కొల్లాపూర్ న్యాయవాది బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నలవాల నిరంజన్. ఆధ్వర్యంలో జరిగింది. దళిత జాతిలో పుట్టిన జాంబవంతుని వారసురాలు అరుంధతి పేరు పెట్టుకున్న మన కురువయ్య సోదరుని బిడ్డ అరుంధతి ఇంకా అనేక విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఆమెకు ఉండాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో. ఉపాధ్యాయులు కద్దాల స్వామి, నలవాల ఎల్లయ్య, నలవాల సుదర్శన్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు నలవాల మద్దిలేటి, కాంగ్రెస్ నాయకులు కద్దాల రాంబాబు, నలవాల విశ్వనాథం, కద్దాల నిరంజన్, నలవాల రాజ, నలవాల చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణలో మరో ముందడుగు

**-రూ.55 లక్షలతో కొత్త ట్రాక్టర్లు, డ్రైన్ సేవరేజ్ మిషన్లు ఏర్పాటు**



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 03 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో మరో ముందడుగు పడింది. పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు రూ.55లక్షలతో కొత్త ట్రాక్టర్, డ్రైన్ సేవరేజ్ వాహనాలను కొనుగోలు చేశారు. విజయదశమి సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి లు గురువారం పూజలు నిర్వహించారు. ప్రజల సౌకర్యం కోసం ఈ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మున్సిపల్ కమిషనర్ నాగి రెడ్డి,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

# నిమజ్జనానికి తరలిన దుర్గాదేవి మాత విగ్రహాలు

ప్రత్యేక డ్యాన్సులతో శోభాయన యాత్ర



**నర్వ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతో పాటు లంకాల పాత్ర చెడు ఉండే కోడు రాయికోడ్, ఆయా గ్రామాలలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా దసరా దినమున దుర్గాదేవి మాత విగ్రహాలను కదిలించి శుక్రవారం రాత్రి వరకుఆయా గ్రామాల ప్రజలు నిమజ్జనానికి తరలించారు, ఈ సందర్భంగా అనర్వలోని గజలమ్మ కాలనీలోని విగ్రహం, కర్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గాదేవి గ్రామ్, వెంకటేశ్వర దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం లను ఊరేగింపుగా శోభాయనం చేసి ప్రత్యేక కోలాట ఆటపాటలతో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు, ఈ సందర్భంగా దుర్గామాత విగ్రహాలకు ధరింపజేసిన ఒక్కొక్క చీరలను 5000 నుండి 10000 వరకు వేలం పాట పాడి పలువురు దక్కించుకున్నారు, ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల దుర్గామాత విగ్రహ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు, ఈ ఉష వాళ్ళ ఊగింపు వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా నర్వ ఎస్సై రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించడం జరిగింది

## వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**మరియు కేసు నమోదు**

**నర్వ అక్టోబర్ 3 ప్రజా జ్యోతి** వేధింపుతార లేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన దసరా పండుగ రోజు గురువారం నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని చోటు చేసుకున్నది ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారంగా ఇలా ఉన్నాయి మక్తల్ గ్రామానికి చెందిన కట్ట గేరీ సంధ్య అలియాస్ స్వప్న కు నర్వ గ్రామానికి చెందిన కట్ట గేరి రాముతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మృతురాలికి ముగ్గురు పిల్లలు కలరు. చాలా రోజుల నుంచి కట్ట గిరి సంధ్య అలియాస్ స్వప్నను అదనపు కట్నం మరియు ఆమె తల్లి గారి భూమి కావాలని తరచుగా ఆమె భర్త రాము అతని తల్లిదండ్రులు సాయిలు, అనంతమ్మ మరియు మరుదులు కురుమూర్తి, అనిల్ శారీరకంగా మానసికంగా వేధించేవాళ్లు. ఇట్టి వేధింపులు భరించలేక తేదీ 02/10/2025 రోజు సాయంత్రం అందాజు ఐదున్నర గంటల సమయంలో మృతురాలు నర్వలో తన ఇంట్లో చీరతో ఉరివేసుకొని చనిపోయినది. ఇట్టి విషయంపై మృతురాలి అన్న కర్రం రాజు ఇచ్చిన దరఖాస్తు పై నర్వ ఎస్ ఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం మహేంద్ర నాథ్ తపన

**-మాజీ డి.జి.పి డాక్టర్. రవీంద్ర నాథ్**

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 03 ప్రజా జ్యోతి** మాజీ మంత్రివర్యులు పుట్టపాగ మహేందర్ నాథ్ పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం పరితపించి వారి  అభ్యున్నతిని కోరి విద్యా ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించారని మాజీ డిజిపి డాక్టర్.పుట్టపాగ రవీంద్రనాథ్ అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గంలోని జొన్నల బొగుడ గ్రామంలో పుట్టి, హైదరాబాద్ గాంధీ స్మారక హాస్టల్లో చదివిన పుట్టపాగ మహేందర్ నాథ్ నాగర్ కర్నూల్ పట్టణంలో జాతీయ విద్యా సంఘము ద్వారా జాతీయ ఉన్నత పాఠశాల నెలకొల్పి,న్యాయవాదిగా,గాంధీ మార్గంలో పేద విద్యార్థుల కోసం కృషి చేశారని, గాంధీ స్మారక హాస్టల్ ను ప్రారంభించారని కర్నాటక విశ్రాంత డి జి పి డా.రవీంద్ర నాథ్ పేర్కొన్నారు. గురువారం నాగర్ కర్నూల్ పట్టణం లోనీ ఓ ఫంక్షన్ హాల్లో ఐక్యత సమాజ సంస్థ ఆధ్వర్యంలో పుట్టపాగ మహేంద్ర నాథ్ గాంధీ స్మారక హాస్టల్ ప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, దసరా సంతోష కూట ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా బంధు మహేంద్ర నాథ్ తనయుడు విశ్రాంత డి జి పి డాక్టర్. పుట్టపాగ రవీంద్ర నాథ్,డాక్టర్ రాఘవులు పాల్గొని ఎంతోమంది పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించారని ఈ విషయం తెలుసుకున్న అప్పటి సీఎం ఎన్.టి. రామారావు మహేంద్ర నాథ్ ను అభినందించారని అన్నారు. 1985 సంవత్సర లో మహేంద్రనాథ్ ఆర్థిక మంత్రిగా నాగర్ కర్నూల్ లో చేసిన హాస్టల్ ప్రయోగాన్ని సాంఘిక సంక్షేమ గురుకులాలుగా రాష్ట్రం





నలుమూలల స్థాపించడం వల్ల ఈనాడు అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి మంచి జీవన ప్రమాణాలను కలిగి ఉన్నారన్నారు. ఈ సందర్భంగా పుట్టపాగ మహేంద్ర నాథ్ ప్రధాన అనుచరులు, నేషనల్ హైస్కూల్ రిటైర్డ్ హిందీ పండిత్ ఏం.ఏ. హఫీజ్ ఖాన్,గాంధేయవాది జీ.వి సుబ్బా రావు,అబ్దుల్లా ఖాన్,వార్డెన్ చెన్నయ్య, మహేంద్ర నాథ్ అడుగుజాడల్లో ఆశయసిద్ధికై పనిచేస్తున్న విద్యావేత్త భగవేణి నర్సింహ్ములు, ప్రముఖ రచయిత గుడిపల్లి నిరంజన్, పోలే రవికుమార్, నిరంజన్ రెడ్డి,పోలే నరేందర్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు వారి అనుభవాలను మహేంద్ర నాథ్ తో ఉన్న సాన్నిహిత్యాన్ని వారి చిత్తశుద్ధిని సేవా తత్పరతను, రాజకీయ సామాజిక అంశాలను ఈ సందర్భంగా వక్తలు వివరించారు. కార్యక్రమంలో ఐక్యత సమాజ సంస్థ అధ్యక్షుడు కళ్యాణం నరసింహ, కార్యదర్శి భగవేణి నరసింహులు, ఉపాధ్యక్షులు ఎ.బాలరాజు, కోశాధికారి సంకటి బాలరాజు, మహేంద్ర నాథ్ అభిమానులు, కవులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్లుగా ఆ గ్రామ ఉప సర్పంచే

**ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలోని పలు షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ల సమస్య కార ణంగా గ్రామ సర్పంచ్ పదవులు ఖాళీగా ఉంటున్నాయి. ఖమ్మం జిల్లాలోని నూకలం పాడులో ఎస్టీలకు సర్పంచ్ స్థానం కేటాయించినా.. గ్రామంలో ఒక్క ఎస్టీ ఓటరు కూడా లేరు. దీనివల్ల గత నాలుగు టర్మ్‌లుగా ఉపసర్పంచ్‌కే సర్పంచ్ అధికారాలు అప్పగిస్తున్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలంలో నాలుగు గ్రామాల్లో ఎస్టీ మహిళలకు రిజర్వ్ చేయగా, అభ్యర్థులు కరువయ్యారు. దీంతో ఈ గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోయి, ప్రత్యేకాధికారి పాలన కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని పలు షెడ్యూల్డ్ ఏరియాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు విచిత్రమైన పరిస్థితులను సృష్టిస్తున్నాయి. రిజర్వేషన్లు కేటాయింపులో ఉన్న లోపాల కారణంగా కొన్ని గ్రామాలలో సర్పంచ్ పదవి ఖాళీగా ఉండిపోతోంది, ఫలితంగా ఆయా ప్రాంతాల అభివృద్ధి కుంటుపడుతోంది.ఖమ్మం జిల్లాలో విచిత్ర పరిస్థిత.. ఖమ్మం జిల్లా, ఏన్కూరు మండలం పరిధిలోని నూకలంపాడు గ్రామ పంచాయతీలో ఈ విచిత్రమైన పరిస్థితి దశాబ్దాలుగా కొనసాగుతోంది. మొత్తం 1,063 మంది ఓటర్లు ఉన్న ఈ గ్రామ పంచాయతీని షెడ్యూల్డ్ ఏరియాగా ప్రకటించారు. దీని ప్రకారం సర్పంచ్ స్థానంతో పాటు, మొత్తం ఎనిమిది వార్డుల్లో నాలుగు ఎస్టీలకు రిజర్వ్ చేశారు.దురదృష్టవశాత్తు నూకలంపాడు పల్లెలో ఒక్క ఎస్టీ ఓటరు కూడా లేరు. దీని కారణంగా 2004 నుంచి ఇప్పటివరకు సర్పంచ్ పదవితో పాటు ఎస్టీలకు కేటాయించిన నాలుగు వార్డులు ఖాళీగా ఉంటున్నాయి. గత నాలుగు టర్మ్‌ల ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి పునరావృతమైంది. ఈ క్రమంలో.. ఎన్నికలు జరిగిన జనరల్ వార్డుల్లో గెలిచిన సభ్యులలో ఒకరిని ఉపసర్పంచ్‌గా ఎన్నుకొని, ఆ ఉపసర్పంచ్‌కే సర్పంచ్ అధికారాలు అప్పగిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగనుంది.నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలంలో కూడా పరిస్థితి ఇందుకు తగిన విధంగానే ఉంది. ఈ మండలంలోని కల్ములోనిపల్లి, ప్రశాంత్‌నగర్, వంగురోనిపల్లి, కుమ్మరోనిపల్లి అనే నాలుగు గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలను ఎస్టీ మహిళలకు రిజర్వ్ చేశారు. ఈ నాలుగు గ్రామాలలోనూ ఎస్టీ కుటుంబాలు లేకపోవడంతో, సర్పంచ్ అభ్యర్థులే కరువయ్యారు. గత ఎన్నికల్లోనూ ఇలాగే జరిగింది, ఫలితంగా ఐదేళ్లపాటు ఈ పల్లెలలో ప్రత్యేకాధికారి పాలనే కొనసాగింది. ఈసారైనా రిజర్వేషన్లు మారుతాయని ఆశించిన గ్రామస్తులకు మళ్లీ నిరాశే ఎదురైంది.

**గ్రామాల అభివృద్ధికి ఆటంకం..**

సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడం వల్ల ఈ గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధి లేకపోవడంతో ప్రభుత్వ నిధులు వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలంలో కూడా ఎన్.వి. బంజర (బీసీ మహిళ), రాములుతండా (బీసీ జనరల్) గ్రామాల్లో బీసీ ఓటర్లు లేకపోవడంతో, అక్కడ కూడా వార్డు సభ్యుల్లో ఒకరిని ఉపసర్పంచ్‌గా నియమించి, సర్పంచ్ బాధ్యతలను అప్పగించనున్నారు. స్థానిక అధికార యంత్రాంగం స్పందించి.. ఆయా ప్రాంతాల్లోని సామాజిక వర్గాల జనాభా ప్రకారం రిజర్వేషన్లను మార్పు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సినిమా హబ్‌లో మల్టీప్లెక్స్‌ల హడావిడి..

**హైదరాబాద్ :** ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో సినిమా లవర్స్‌కు శుభవార్త. దశాబ్దాలుగా సింగిల్ స్క్రీన్‌లకు కేంద్రమైన ఈ ప్రాంతంలో ఇప్పుడు రెండు అత్యాధునిక మల్టీప్లెక్స్‌లు రాబోతున్నాయి. ఓడియన్ మల్టీప్లెక్స్ (8 స్క్రీన్‌లు) అక్టోబర్ 24, 2025న.. ఆ తర్వాత సంక్రాంతి 2026కి ఏఎంబీ క్లాసిక్ (7 స్క్రీన్‌లు) ప్రారంభమవుతాయి. మహేష్ బాబు భాగస్వామ్యంతో వస్తున్న ఏఎంబీ క్లాసిక్, సుదర్శన్ థియేటర్ స్థానంలో రూపుదిద్దుకుంది. ఈ కొత్త మల్టీప్లెక్స్‌లతో ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ఇక 25 స్క్రీన్‌ల వినోద కేంద్రంగా మారుతుంది.మూవీ లవర్స్ కు ఇది శుభవార్త అనే చెప్పాలి. తెలుగు సినిమాకు ఎప్పుడూ గుండెకాయ లాంటి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ప్రాంతం ఇప్పుడు కొత్తరూపు సంతరించుకుంటోంది. దశాబ్దాలుగా ఎన్నో బాక్సాఫీస్ రికార్డులకు వేదికైన ఈ ప్రాంతంలో.. మొన్నటి వరకు కేవలం పాత తరహా సింగిల్ స్క్రీన్ థియేటర్లు మాత్రమే ఉండేవి. కానీ.. ఇప్పుడు ఆ సంస్కృతి పూర్తిగా మారిపోతోంది. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఒకేసారి రెండు అత్యాధునిక మల్టీప్లెక్స్‌లు రాబోతున్నాయి.హైదరాబాద్‌లో సినిమా అంటే గుర్తొచ్చే సంధ్య, దేవి, సుదర్శన్ వంటి ఐకానిక్ థియేటర్లకు ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సుమారు 18 థియేటర్లు ఉండేవి. వీకెండ్‌లో కొత్త సినిమాల సందడితో ఈ ప్రాంతమంతా కిటకిటలాడేది. ఇప్పుడు ఆ పాత జ్ఞాపకాలకు మల్టీప్లెక్స్ మెరుగులు దిద్దుతున్నారు.

**1. ఓడియన్ మల్టీప్లెక్స్ ప్రారంభం**

ఒకప్పుడు ప్రసిద్ధి చెందిన ఓడియన్ సింగిల్ స్క్రీన్ థియేటర్ స్థానంలో.. ఇప్పుడు అత్యంత విలాసవంతమైన ఓడియన్ మల్టీప్లెక్స్ రూపుదిద్దుకుంది. ఇది అక్టోబర్ 24, 2025 న సినీ ప్రియుల కోసం తన తలుపులు తెరుస్తుంది. ఇందులో 8 స్క్రీన్‌లు ఉంటాయి

## నేరెళ్లపల్లి లో.. విజయదశమి సంబరాలు

- ఆకట్టుకున్న మహిళల నృత్యాలు
- వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మర్రి దంపతులు




**నాగర్ కర్నూల్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా నేరెళ్లపల్లి గ్రామంలో దసరా ముగింపు వేడుకల్లో సందర్భంగా శుక్రవారం గ్రామ ప్రజలు విజయదశమి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మర్రి జమున దంపతులు హాజరై, గ్రామ ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సాహంగా ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ మహిళల ప్రత్యేక నృత్యాలు ఎంతోమందిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జమున మహిళలతో కలిసి నృత్యం చేస్తూ, ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. బతుకమ్మలతో పాల్గొన్న గ్రామ మహిళలు నేరేళ్లపల్లిలో దసరా ముగింపు లో భాగంగా మహిళలు బతుకమ్మలతో  హాజరై, ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తమ నివాసంలో గ్రామ ప్రజలకు ముగింపు వేడుకల సందర్భంగా గ్రామ ప్రజలకు అన్నదానంతో పాటు ప్రసాదాలు వితరణ చేశారు. దసరా ముగింపు వేడుకల నేపథ్యంలో నేరెళ్లపల్లి గ్రామంలో ఎంతో శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దంపతులు, గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చార్మినార్ నీడలో గంజాయి బ్యాచ్ ఆగడాలు..

**అడ్డొస్తే దాడులు.. పోలీసన్నలు జర చూడండి..**

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో గంజాయి వినియోగం పెరిగిపోతోంది. ముఖ్యంగా పాతబస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో దీని ప్రభావం తీవ్రమవుతోంది. ఈ ప్రాంతాలలో గంజాయి బ్యాచ్‌లు విచ్చలవిడిగా తిరుగుతూ అరాచకం సృష్టిస్తున్నారు. గంజా తాగి.. స్థానిక ప్రజలతో పాటు వ్యాపారులను బెదిరిస్తూ.. అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తూ రెచ్చిపోతున్నారు.హైదరాబాద్‌లో గంజాయి వినియోగం పెరిగిపోతోంది. ముఖ్యంగా పాతబస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో దీని ప్రభావం తీవ్రమవుతోంది. ఈ ప్రాంతాలలో గంజాయి బ్యాచ్‌లు విచ్చలవిడిగా తిరుగుతూ అరాచకం సృష్టిస్తున్నారు. స్థానిక ప్రజలతో పాటు వ్యాపారులను బెదిరిస్తూ.. అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తూ.. రెచ్చిపోతున్నారు. ఈ బ్యాచ్‌లు తమకు మామూలు డబ్బులు ఇవ్వకపోతే దాడులు చేయడం, పదేపదే బెదిరించడం, రోజూ వచ్చి వసూళ్లకు పాల్పడటం సర్వసాధారణంగా మారింది. పాతబస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో గంజాయి వినియోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ఫుట్‌పాత్ వ్యాపారులు, తోపుడు బండ్ల చిరు వ్యాపారులు.. ఈ గంజాయి బ్యాచ్‌ల ఆగడాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.రోజంతా కష్టపడి అమ్మితే వచ్చేది అంతంతమాత్రమే అని, దాన్ని కూడా గంజాయి బ్యాచ్ బెదిరించి లాక్కుంటున్నారని వ్యాపారులు వాపోతున్నారు. పోలీసులు స్పందించి రక్షించాలని కోరుతున్నారు. చార్మినార్ ప్రాంతం ప్రఖ్యాత పర్యాటక ప్రాంతం కావడంతో అక్కడికి వచ్చే పర్యాటకులు కూడా ఈ గంజాయి బ్యాచ్‌ల వేధింపులకు గురవుతున్నారు. వారి ఎదుటే రోడ్లపై గంజాయి బ్యాచ్‌లు రౌడీలుగా ప్రవర్తించడంతోపాటు.. పలు ప్రాంతాలను అడ్డాగా చేసుకుని.. వసూళ్ల కోసం గుంపులుగా కూర్చుంటున్నారు. దీంతో పర్యాటకులు భయంతో అక్కడ నిలబడలేకపోతున్నారు.ఇలాంటి వారితో చార్మినార్ పర్యాటక రంగం కూడా దెబ్బతింటోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనలు పర్యాటకులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా చిరు వ్యాపారులకు